https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 గురువారం అక్టోబర్ 12-2023 https://vijayamdaily.com










# ఖమ్మంపై సీఎం గురి..

## పదికి పది స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు

- త్వరలో ఉమ్మడి జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన
- మూడు రోజుల పాటు టూర్ ప్రోగ్రాం
- 5 నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు హాజరు
- సీఎం కేసీఆర్ సభా ప్రాంగణం స్థల పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేతలు
- విజయవంతం చేసేందుకు భారీగా ఏర్పాట్లు

(కూసుమంచి-విజయం న్యూస్)


మూడవ సారి విజయం సాధించి హ్యాట్రిక్ విజయం స్వంతం చేసుకోవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.. అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాను టార్గెట్ గా తీసుకున్నారు.. కచ్చితంగా పదికి పది స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాపై గురిపెట్టారు. అందుకే అతిత్వరలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. మూడు రోజుల పాటు 5 నియోజకవర్గాల్లో పర్యటించి బహిరంగ సభల్లో పాల్గొని వరాల జల్లు కురిపించనున్నారు.. అయితే సీఎం కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటన ఖరారు కావడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సహం ఉరకలేస్తుంది.. ఎన్నికల సమయంలో ప్రచార బహిరంగ సభలకు హాజరువుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది.. కేంద్ర ఎన్నికల సంఘం దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలకు షెడ్యూల్ ను విడుదల చేయగా, అందులో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న ఫలితాలు ఉంటాయని షెడ్యూల్ ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అప్రమత్తమైంది. మరోసారి తెలంగాణ రాష్ట్రంలో గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని పొందాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడుగులేస్తున్న ఈ సందర్భంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన బీఆర్ఎస్ పార్టీ మరింత జడ్ స్పీడ్ లో ప్రజల వద్దకు వెళ్లేందుకు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేస్తున్నారు. మీగతా 2లో..

## పచ్చని పల్లెల్లో జెండాల చిచ్చు..

- ఆధిపత్య పోరులో దూరమవుతున్న బంధాలు
- సామాన్యుల్లో కల్మషాన్ని నింపుతున్న రాచకీయం
- పక్క పార్టీ వాళ్లతో దూరంగా ఉండాలంటూ తెరచాటు కలుసుకుంటున్న నేతలు
- స్కీముల్లో పై చేయి మనదేనంటూ ప్రగల్భాలు
- ఆశల గండంలో చిక్కుతున్న ప్రజలు
- ఆంక్షలు విధిస్తూ శునకానందం పొందుతున్న పార్టీ పె(గ)ద్దలు

మీగతా 3లో..





- డిసెంబర్ 3 నుంచి తెలంగాణలో దొర పాలనకు స్వస్తి
- ఇందిరమ్మ రాజ్యం తథ్యం
- జోస్యం చెప్పిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- బీజేపీకి బీటీమ్ బీఆర్ఎస్
- ఆరు గ్యారంటీ స్కీమ్‌లే కాంగ్రెస్‌కు శ్రీరామరక్ష
- మాటపై నిలబడే పార్టీ కాంగ్రెస్
- ప్రజలందరు కాంగ్రెస్ వైపే ఉన్నారు
- అభ్యర్థులను ప్రకటించలేదు.. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి
- విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు

మీగతా 2లో..

# పిట్టల దొర మాటలు మానండి..!



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ఇంకా పిట్టలదొర మాటలు వినిపిస్తున్నాయని, పదేళ్ల కాలంలో ప్రజలకు ఏం చేయలేని సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు షెడ్యూల్ వస్తుందని తెలిసి కూడా అది చేస్తాం..ఇది చేస్తాం.. అంటూ ప్రజలను అకాశానికేత్తే ప్రయత్నం చేస్తున్నారు..

# ఖమ్మంపై సీఎం గురి

(మొదటిపేజీ తరువాయి..)

ఇప్పటికే ఒక వైపు మంత్రి కేటీఆర్, మరో వైపు మంత్రి హరీష్ రావు జోడెద్దుల వలే తెలంగాణ రాష్ట్రంలో విస్తృత్తంగా పర్యటిస్తుండగా ఎన్నికల సమయం అసన్నమవుతున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ కూడా పర్యటించేందుకు సిద్దమైయ్యారు. ఈనెల 15 నుంచి ఎన్నికల ప్రచార షెడ్యూల్ ను ప్రకటించిన సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాలో పర్యటించేందుకు సిద్దమైయ్యారు. అందులో భాగంగానే ఈనెల 15 నుంచి నవంబర్ 8 వరకు అన్ని జిల్లాలో బహిరంగ సభలను ఏర్పాటు చేయగా, 9న ఆయన పోటీ చేస్తున్న రెండు నియోజకవర్గాల్లో నామినేషన్ వేయనున్నారు. అందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ ను సీఎం కార్యాలయం నుంచి ప్రకటించారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన

సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే బహిరంగ సభలకు హాజరుకానున్నారు. ఈనెల 27 మధ్యాహ్నం 1 నుంచి 2గంటల వరకు పాలేరు నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభకు హాజరు కానున్న సీఎం కేసీఆర్, నవంబర్ 1న మధ్యాహ్నం 1 నుంచి 2గంటల వరకు సత్తుపల్లి, మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు ఇల్లందులో పర్యటించనున్నారు. అలాగే నవంబర్ 5న మధ్యాహ్నం 1గంట నుంచి 2గంటల వరకు కొత్తగూడెం, మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు ఖమ్మం నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. మొత్తం 10 నియోజకవర్గాలో 5 నియోజకవర్గాల్లో ఆయన పర్యటించనున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ గెలిచే అవకాశం ఉన్న నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అంతేకాకుండా మూడు జనరల్ స్థానాల్లో ఆయన పర్యటిస్తున్నారు. అయితే సీఎం కేసీఆర్ పర్యటనలో భాగంగా పార్టీ నాయకులు, అభ్యర్థులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. బహిరంగ సభకు భారీ జనసమీకరణ పై ద్రుష్టి పెడుతున్నారు. గ్రామీణ స్థాయి నుంచి జనంను తరలించాలనే సంకల్పంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## సభా వేదికలను పరిశీలిస్తున్న నేతలు

సీఎం కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో సభా వేదికలను ఎమ్మెల్యేలు, అభ్యర్థులు, ముఖ్యనాయకులు పరిశీలిస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జీళ్ళచెరువులో సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, ఆ సభా స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. అలాగే ఖమ్మంలో ఎస్ఆర్ బీజీఎన్ ఆర్ గ్రౌండ్, కొత్తగూడెం లో స్టేడియం, ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు పట్టణ కేంద్రంలో, సత్తుపల్లిలోని ఓ గ్రౌండ్ లో బహిరంగ సభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభా వేదికలను కూడా ఎమ్మెల్యేలు, పార్టీ ప్రతినిధులు పరిశీలిస్తున్నారు. సభావేదికలను సర్వం సిద్ధం చేస్తున్నారు.

## జీళ్ళచెరువులో సభా వేదికను పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 27వ తారీఖున ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను పాలేరులో ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఈ సందర్భంగా సభా ప్రాంగణాన్ని పరిశీలించిన నాయకులు కూసుమంచి మండలం మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా,నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య,రూరల్ మండలం బెల్లం వేణుగోపాల్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, బోడ మంగిలాల్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు ఓబిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు మాలేడి వెంకన్న,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, మీడియా అధ్యక్షులు వడ్త్యా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలదొర మాటలు మానండి

(మొదటిపేజీ తరువాయి..)

సీఎం కేసీఆర్ చెప్పే మాయమాటలు, మోసపూరిత మాటలను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు.. ఆయన్ను పిట్టలదొరగానే చూస్తున్నారు.. పదేళ్ల పాటు కష్టకాలంలో ఉన్న ప్రజలందరికి బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం పోయింది.. ప్రజలకు మేలు చేసే ఇందిరమ్మ రాజ్యం రావాలని, కావాలని కోరుకుంటున్నారు. అందుకే డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. తెలంగాణ తెచ్చుకుంది దొరల కోసం, దోపిడి దారుల కోసం కాదని మండిపడ్డారు. నాలుగున్నర కోట్ల ప్రజల బాగు పడడానికి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కానీ సీఎం కేసీఆర్ కుటుంబ పాలనగా మార్చేశారని, రాష్ట్ర సంపదను ఆ నలుగురు దోచుకుంటూ దాచుకుంటున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రానికి కొత్తగా ఒక పరిశ్రమ, ఒక ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. సర్వీస్ సెక్షన్లో పనికొచ్చే వ్యవస్థలను తీసుకురావడంలో విఫలమైందన్నారు. పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి పేరిట ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పు, పది సంవత్సరాల బడ్జెట్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆరోపించారు. మాటలు మాత్రం కోటలు దాటించే టిఆర్ఎస్ నాయకులు ఎన్నికలవేళ రాష్ట్రంలో పర్యటన చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలారా వీరి పట్ల జాగ్రత్త ఉండాలని పిలుపునిచ్చారు. ఓటు మన భవిష్యత్తుకు ఉపయోగపడేదని, అభివృద్ధికి పునాదిగా ఉపయోగపడే మన ఓట్లను మోసగాళ్లకు, దోపిడిదారులకు వేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్కు వేయాలని విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఎక్స్పైరీ డ్రగ్గా మారి బిఆర్ఎస్ గా రూపాంతరం చెందిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపితో చేతులు కలిపి తెలంగాణలో బిజెపికి బీ టీం గా పనిచేస్తున్నదన్నారు. బిజెపికి బీ టీముగా మారిన బీఆర్ఎస్ కు ఎంఐఎం పార్టీ వంత పాడుతూ భజన చేస్తున్నదన్నారు. దేశ సంపదను ఆదాని భవన జాతి కంపెనీలకు దోచిపెట్టి ప్రధాని మోడీకి ఉపయోగపడే విధంగా మారిన బిఆర్ఎస్ ను ప్రజలు ఎవరు నమ్మడం లేదన్నారు. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టే, బీజేపీ మరోసారి గెలిస్తే దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, నిత్యావసర ధరలు భారీగా పెరుగుతాయని, దేశసంపదను కార్పోరేటర్ల చేతికి వెళ్లిపోతుందన్నారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ఎంపీలకు ఓట్లు వేస్తే ఢిల్లీలో బిజెపి ఆధ్వర్యంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు మద్దతుగా బిఆర్ఎస్ ఎంపీలు ఓట్లు వేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల నమ్ముతున్న బిజెపికి మద్దతు ఇస్తున్న బిఆర్ఎస్ కు ఓట్లు వేద్దామా..? అని కోరారు. తెలంగాణకు సిరుల బంగారం కురిపిస్తున్న సింగరేణి కాలరీస్ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేస్తూ సంపదలను దోచుకుంటున్నాయన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న విలువైన భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పనంగా అమ్మేస్తున్నదని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రభుత్వ భూములను తన బినామీల పేరిట నమోదు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ఆదాయం తీసుకొస్తున్న హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లాంటి రాష్ట్ర ఆస్తులను బిఆర్ఎస్ ప్రభుత్వం పనికిమాలిన సంస్థలకు లీజికి ఇచ్చి రాబోయే 30 సంవత్సరాల ఆదాయాన్ని దోపిడీ చేస్తున్నదని విమ్మర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళిత గిరిజనులకు చెందకుండా పక్కదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో 50% ఉన్న బీసీలకు బడ్జెట్లో సగం బడ్జెట్ కేటాయించాల్సిన సీఎం కేసీఆర్ బీసీ బందు పేరిట తూతూ మంత్రంగా నిధులు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వడం ఇష్టంలేని టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తూ మూడు లక్షలు రూపాయలు గృహలక్ష్మి పేరిట ఇచ్చారని, అవి ఎన్నికల ముందు ఇవ్వడంతో ఇండ్ల నిర్మాణానికి ఏమాత్రం పనికి రాకుండా పోయాయని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా ప్రజలందరూ ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్న దోపిడిదారులను తరిమికొడతామని చెప్పారు. జరగబోయే ఎన్నికల్లో ప్రజలు దోపిడి దారులను తరిమికొట్టే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్లా దుర్గప్రసాద్, మండల అధ్యక్షుడు, జిల్లా నాయకులు, మండల నాయకులు హాజరైయ్యారు.



# బీసీ గురుకులాల ఆర్‌సిఓగా టి.అంజలి

**బోనకల్, అక్టోబర్ 11(విజయంన్యూస్)**

బీసీ గురుకులాల నూతన ఆర్సిఓగా టి అంజలి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బీసీ గురుకులాల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ గా, బోనకల్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న అంజలి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఓగా బాధ్యతలు స్వీకరించటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీసీ గురుకుల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని ఆమెకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# పచ్చని పల్లెల్లో జెండాల చిచ్చు

**(నూగురు వెంకటాపురం ప్రతినిధి-విజయం న్యూస్):**

మనుషుల్లో కల్మషం లేని మానవతా సంబంధాలకు నిలయాలు పల్లెలు. అలాంటి పల్లెల్లో పార్టీలు మనుషుల మధ్య విద్వేషాన్ని నింపుతున్నాయి. ఇరుగుపొరుగు వారిని దూరం చేస్తున్నాయి. పార్టీలు రాజకీయంగా లబ్ధి పొందేందుకు తోబుట్టువలె కలిసుంటున్న వ్యక్తులను బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి. మండల కేంద్రాలలో ఉంటున్న పార్టీ పెద్దలు గ్రామాల్లోని వారిపై పెత్తనం చెలాయించేందుకు అనుచరులను తయారు చేసుకుంటూ వారిద్వారా సామాన్య ప్రజల్లో అగ్గి జ్వాలను వెలిగిస్తున్నారు. అనుచరులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పన్నిన పన్నాగంలో కొందరు చిక్కుకొని వాస్తవ విషయాలను గ్రహించలేక పోతున్నారు. పార్టీ పెద్దల పెత్తనాన్ని తమ ద్వారా నెరవేర్చుకుంటున్నారనే నిజాన్ని రుచించలేక పోతున్నారు. తమను గౌరవిస్తున్నారని, అభిమానిస్తున్నారన్న భ్రమలో జీవనం కొనసాగిస్తున్నారు. అన్నీ పార్టీలలోని నేతలు గ్రామ పెద్దలుగా చలామణి అవుతున్న వారిని పావులుగా వాడుకునేందుకు కసరత్తు మొదలుపెట్టారు. తమ పెత్తనాన్ని చలాయించేందుకు పక్కా స్కెచ్ తయారు చేసుకునే పనిలో.. బిజీలో నిమగ్నమయ్యారు. ఎన్నికల సమయం సమీపించడంతో రాజకీయంగా లబ్ధి పొందేందుకు నేతలు పచ్చని పల్లెల్లో రాచకీయ అగ్గి రాజేసెందుకు సిద్ధమయ్యారు. జనాన్ని ఉద్ధరిస్తునట్లు కలరింగ్ ఇస్తూ ఆర్థికంగా, రాజకీయంగా ఎనలేని లబ్ది జమేసుకుంటున్నారు. గ్రామాల్లో అమాయక ప్రజల వద్ద హంగు ఆర్భాటాలతో మెలుగుతూ, అక్షర జ్ఞానం లేని వాళ్ళు కూడా పెత్తనం చెలాయించేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రజానీకాన్ని ఓ యంత్రంలా ఉపయోగించుకునేందుకు అన్ని పార్టీల్లో ఉండే గద్దలు జెండా మోసిన వారికే పథకాలు వర్తిస్తాయనే ఆంక్షలను కూడా విధిస్తున్నారు. మనిషి యొక్క ఆశలను ఎరగా వాడుకుంటూ నాయకుడు అంచెలంచెలుగా ఒక్కో మెట్టు పైకి ఎదుగుతున్నాడు. సామాన్యుడు మాత్రం జెండా మోస్తూ మొదలైన చోటే నిరశ్రయుడిగా మిగులుతున్నాడు. పార్టీలోని నేతలు అంగ,ఆర్థిక బలాలను ఉపయోగించి అక్షరాస్యులను కూడా అదిరించో, బెదిరించో నోరు నొక్కెందుకే ప్రయత్నాలు



కొనసాగిస్తున్నారు. పార్టీలు ఎన్ని పెరుగుతున్నాయో అంత శత్రుత్వాన్ని మనిషి పెంచుకుంటున్నాడు. గోదావరి తీర ప్రాంతం వెంబడి ఉన్న వెంకటాపురం మండలంలో అన్ని ఏజెన్సీ గ్రామాలు కావడంతో ప్రతి గ్రామంలో ఇసుక సొసైటీల పేరుతో ఓ పక్క బినామీ కాంట్రాక్టర్లు విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. మరో పక్క రాజకీయ లబ్ధి కోసం నేతలు శత్రుత్వాన్ని పెంచి పోషిస్తున్నారు. చిన్న చిన్న గ్రామాలకు కూడా ఈ జెండా చిచ్చు రాజేసుకుంది.

**నేతల శునకానందం:**

మండలంలో ప్రధాన పార్టీలుగా పేరు గడించిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి లలో కూడా కొందరు నాయకులు భూ కబ్జాలు, అక్రమ వ్యాపారాలు చేస్తున్న అక్రమార్కులు ముఖ్యులుగా చలామణి అవడం శోచనీయం. ఇలాంటివారు రాజకీయాలను శాసించాలనే నెపంతో మనుషుల మధ్య వైరుధ్యాలను పెంచుతూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నారు. పార్టీ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలంటూ, పక్క పార్టీ వ్యక్తులతో సన్నిహితంగా ఉండకూడదనే ఆంక్షలను విధిస్తున్నారు. ఇటువంటి ఆంక్షలు పార్టీలోని కార్యకర్తలకే వర్తింపజేస్తూ, చీకటి పడ్డాక వారు మాత్రం రాసుకు పూసుకు చట్టాపట్టాలేసుకుని జల్సాలు చేస్తుతున్నారు. ఈ రహస్య బంధాలను బాహ్య ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్త వహిస్తున్నారు. సామాన్యుడు నమ్మిన నేతల మాటలను వమ్ము చేయకూడదనే భావనతో మానవతా సంబంధాలను మరిచి మనిషి అనాగరికుడిగా ప్రవర్తిస్తున్నాడు. కానీ ఆ నాయకుడి కుట్రను పసిగట్టి తిప్పిగొట్టే ప్రయత్నం చేయడం లేదు. రోజు రోజుకు అక్రమంగా సంపాదనను గడించుకుంటూ ధనికుడిగా ఎదుగేందుకు పావులుగా తమను వాడుకుంటున్నాడనే వాస్తవాన్ని గుర్తించడం లేదు. పార్టీ అండతో కొందరు నాయకులు అక్రమ వ్యాపారాలు చేస్తూ ప్రజల శ్రమను దోచుకోవడం ఏజెన్సీలో నిత్య కృత్యంగా చేసుకున్నారు. గ్రామాల్లో వారి ఆధిపత్యమే కొనసాగేలా ఉద్దేశపూర్వకంగా కొన్ని వైరుధ్యాలను సృష్టించి వాటిని పరిష్కరించినట్లుగా ఫోజులు కొడుతున్నారు. సమస్య వారి చొరవ లేకుంటే సద్దు మనగడం కష్టతరమనే విత్తనాన్ని నాటుతున్నారు. మేధావులు కొందరు వాటిని పసిగట్టినప్పటికీ వారి ఆర్థిక లోపం వారిని నిస్సహాయులను చేస్తుంది. ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ఇసువంటి నేతలు గ్రామాల్లో రాజకీయ చిచ్చును మరింత తీవ్రతరం చేస్తారు. మరిన్ని ఆంక్షలతో అభిమానించే వ్యక్తులతో ఇరుగుపొరుగు వారి మధ్య గొడవలను పెంచి శునకానందం పొందుతారనడంలో సందేహం ఉండదు.

**స్కీముల ప్రాధాన్యతలో మనమే తోపులం:**

ప్రభుత్వం ఏదైనా పథకాన్ని ప్రవేశపెట్టిందంటే మండలంలో దాన్ని ఎవరెవరికి ఇవ్వాలో నిర్ణయించడంలో పూర్తి బాధ్యులము మనమేనని చెప్పుకుని తిరిగే భజన గాళు పెరిగిపోయారు. వారు నిర్ణయించిన వారికే పథకం వర్తిస్తుందంటూ అజమాయిషి చేసే వారి సంఖ్య రోజు రోజుకు గ్రామాల్లో ఎక్కువ అవుతుంది. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ దళిత బంధు పంపిణీలో భారీ అవినీతికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటున్నట్లు తెలుస్తుంది. మొదట విడతలో మంజూరైన దళిత బందు ఎమ్మెల్యే చొరవ ఉండడంతో రెండో విడతకు కూడా అదే ప్రక్రియ కొనసాగుతుందని భావించిన కొందరు కాంగ్రెస్ నేతలు లక్షల రూపాయలు వసూల్ చేసినట్లు కొందరు బాధితులు విలపిస్తున్నారు. దళిత బంధు పొందేందుకు దళితులు పోటీ పడడంతో వసూళ్ల పర్వం భారీగా పెరిగినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలనే జీవోను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ జీవోతో నేతల ఆగడాలకు చెక్ పడిందని చెప్పాలి. సమర్పించిన సొమ్మును తిరిగి పొందెందుకు మంతనాలు చేస్తున్నట్లు వినికిడి. అయినప్పటికీ ఇచ్చిన కాసులు జమ అయ్యే పరిస్థితిలు కనిపించడం లేదు. ప్రస్తుతం దళిత బంధు ఎంపికలో అధికార పార్టీ మాట చెల్లుబాటవుతుందని భావిస్తున్న కొందరు దళిత బిడ్డలు బిఆర్ఎస్ నాయకుల ఇంటి వద్ద పడి గాపులు కాస్తుండడం మండల కేంద్రంలో చర్చనీయాంశం అవుతోంది. ఈ విధంగా పథకాల లబ్ధిదారుల ఎంపిక తమదంటే తమదని నాయకులు పోటీపడుతూ సామాన్య ప్రజలను వారి చుట్టూ ప్రదక్షిణలు చేసేలా తిప్పుకోవడం పరిపాటిగా మారుతుంది. సగటు మనిషి ఆశలను అనుగుణంగా మార్చుకుంటూ నాయకులు రాక్షసానందాన్ని పొందుతున్నారని అనడంలో అతిశయోక్తి లేదు.

# దేశాభివృద్ధిలో బాలికలు పట్టుకొమ్మలు



**(నూగురు వెంకటాపురం-విజయం న్యూస్):**

దేశం పురోగతి చెందడంలో బాలికలు పట్టుకొమ్మలాంటి వారని పిల్లల పరిరక్షణ అధికారి హరికృష్ణ, సమీకృత బాల బాలికల అభివృద్ధి సంస్థ సిడిపిఓ ముత్తమ్మ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆశ్రమ బాలికల పాఠశాల చిరుతపల్లి-2లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వారిరువురు మాట్లాడుతూ పాఠశాలలోని బాలికలకు తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. బాల్యవివాహాల నిర్మూలన, బాలికల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలు బలహీనమైన వారు కాదని శక్తివంతులుగా ఎదగాలన్నారు. అనాగరిక ఆచార కట్టుబాట్లకు బందీలు కాకుండా ఉన్నత శిఖరాలను అందుకోవాలని హితవు పలికారు. ఆదర్శవంతులుగా నిలవాలన్నారు. సమాజంలో ఆడపిల్లలపై ఏళ్ళ తరబడి వివక్ష కొనసాగినందున ప్రభుత్వాలు వాటిని నిరోధించే ఉద్దేశ్యంతో ప్రత్యేకమైన చట్టాలను, హక్కులను కల్పించాయని తెలిపారు. బాలికల ఎదుగుదలకు తోడ్పడేలా అంతర్జాతీయ స్థాయిలో బాలికా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో, బాలకార్మిక నిషేదం, క్రమబద్ధీకరణ చట్టం మరెన్నో చట్టాలు బాలికలను కాపాడేందుకు ఉన్నాయని వివరించారు. ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 112 సేవలు ఉపయోగపడతాయని తెలియజేశారు. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజిని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పుష్పవతి, చంద్రకళ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబక నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూరులో వాహనాల తనిఖీ

**ఏన్కూరు, అక్టోబర్ 11(విజయం న్యూస్):**

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పోలీసులు ఎస్ఐ బాదావత్ రవి ఆధ్వర్యంలో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. కార్లు ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేస్తామని పోలీసులు తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలో భాగంగా ఇప్పటికే ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించారు. విగ్రహాలకు ముసుగులు వేశారు. కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# పుట్టిక కాంగ్రెస్..చావు కాంగ్రెస్..

- కార్యకర్తల ధైర్యం రాంరెడ్డి వెంకట్ రెడ్డి
- రాంరెడ్డి చనిపోయినప్పటికి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు
- ఆత్మీయ సమ్మేళనంలో రాంరెడ్డి చరణ్ రెడ్డి
- పాలేరు నుంచి పార్టీ శ్రేణులు హాజరు




**(ఖమ్మం రూరల్ -విజయం న్యూస్):** చనిపోయిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి రాంరెడ్డి వెంకట్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టి. సి .వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు అభిమానుల ఆత్మీయ సమ్మేళనం బైరు హరినాథ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటుచేసిన చిత్రపటానికి పెద్ద ఎత్తున హాజరైన అభిమానులు, నాయకులు పూలు వేసి ఘన నివాళులర్పించారు . అదేవిధంగా రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో చరణ్ రెడ్డి మాట్లాడుతూ... కుటుంబ సభ్యులకు కష్టం వచ్చినా ఆగుతారేమోగాని కార్యకర్తకు కష్టం వస్తే అర సెకను కూడా ఆలస్యం చేసేవారు కాదన్నారు. శత్రువు సైతం సాయం కోసం వస్తే కాదు అనకుండా తోడ్పాటుగా నిలిచిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధిలో వెంకన్న పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. లంబాడి సోదరీ , సోదరీమణులు వెంకన్న అంటూ ఆప్యాయంగా పిలుచుకునే వారని ఆయన కూడా అదే ఆప్యాయత అనురాగాలను పంచేవారని గుర్తు చేసుకున్నారు. వెంకట్ రెడ్డి అంటే వ్యక్తి కాదు ఓ శక్తి ఇప్పటికీ. ఎప్పటికీ ప్రజల గుండెల్లో తన స్థానం పదిలమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసిన నాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కూడా కాంగ్రెస్ తోనే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం అభిమానులు నాయకులు మాట్లాడుతూ రాంరెడ్డి వెంకట్ రెడ్డి తో ఉన్న



అనుబంధం, ప్రజల పట్ల ఆయన చూపే నిబద్ధత, గ్రామాల అభివృద్ధికై చేసిన కృషిని యాది చేసుకున్నారు. పాలేరు నియోజకవర్గం నుంచి సుమారు 4000 మంది అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, వెంకట్ రెడ్డి అభిమాని నంద్యాల రవీందర్ రెడ్డి, జడ్పిటిసి బెల్లం శ్రీను, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పందిరి పద్మావతి, సర్పంచులు ఎరసాని శివారెడ్డ, ముత్యం చిన్న కృష్ణారావు, గోనే భుజంగ రెడ్డి, మౌనిక, రాజు, గూగులోత్ మోహన్, లోడిగా వెంకటరమణ, ధరావత్ వెంకట్, ఉపేందర్, ఖాదర్ బాబు, ఎంపిటిసి లింగయ్య, పాలేరు నాయకులు మట్ట గురవయ్య, మద్ది వీరారెడ్డి, బోడ వెంకన్న, కందుకూరి వెంకటనారాయణ, కొర్ని సీతారాములు, బానోతు కిషోర్ నాయక్, భూక్య సురేష్ నాయక్, హరి నాయక్, ఆరంపుల రామయ్య, బోయిన వేణు, పాపా నాయక్,పాలేరు యువజన కాంగ్రెస్ నాయకుడు దారావత్ నరేష్ నాయక్, బాసు నాయక్, మంచా నాయక్, కరీం, శ్రీశైలం, చింతలపాటి రాజశేఖర్, భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..

## ఎస్సై బి సాయికుమార్




**బోనకల్, అక్టోబర్ 11( విజయం న్యూస్)** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని ఎస్సై బి సాయికుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోనకల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు మండలం కావడంతో విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లేవాళ్లు అందుకు సంబంధించి సరైన ఆధారాలు చూపించాలని, లేని పక్షంలో అట్టి నగదును సీజ్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే రాజకీయ పార్టీల నేతలు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదన్నారు. సోషల్ మీడియాలో సైతం ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరు సహకరించాలని కోరారు.

# మన ముందుకు వచ్చింది మన బతుకమ్మ..!

ఊరువాడ ఒక్కచోట చేరి ఆడబిడ్డలు
ఆనందంగా రంగురంగుల
పువ్వులతో కీర్తిస్తూ స్వాగతం
పలకగా...
మన ముందుకు వచ్చింది మన
బతుకమ్మ..!
మహిళలు తమ కష్ట సుఖాలను
పాటల ద్వారా చెప్పుతూ స్వాగతం
పలకగా...
మన ముందుకు వచ్చింది మన
బతుకమ్మ..!
మాయమ్మ నువ్వమ్మ మమ్మేలు
మాయమ్మ
అంటూ వేడుకొనగా...
మన ముందుకు వచ్చింది మన
బతుకమ్మ..!
బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ
వలయంగా తిరుగుతూ మహిళలు
గాజుల సవ్వడితో స్వాగతం
పలకగా...
మన ముందుకు వచ్చింది మన
బతుకమ్మ..!
తెలంగాణ సంస్కృతి,
సాంప్రదాయాలకు ప్రతీక అయిన
మన 'బతుకమ్మ' పండుగను
తెలంగాణ ఆడబిడ్డలు అందరూ
ఘనంగా జరుపుకోవాలని
కోరుకుంటూ ఎంగిలి పులా
బతుకమ్మ శుభాకాంక్షలు.



శ్రీమతి మంజుల పత్తిపాటి కవయిత్రి
చరవాణి 9347042218శీర్షిక: